నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, సోమవారం 27 జనవరి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

# విగ్రహప్రతిష్ఠాపనకు ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆహ్వాన పత్రిక అందజేసిన బాపన్‌పల్లి బీఆర్‌ఎస్ నాయకులు

దామరగిద్ద, జనవరి 26 : మండలంలోని బాపన్‌పల్లి శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమె నివాసంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆదివారం కలిసి ఆహ్వానించారు. ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సుభాష్, యువకులు గంగాధర్, సంతోష్, రాములు, అంజి, హన్మంతు, రంగయ్యగౌడ్ ఉన్నారు.

# గెలుపోటములు సహజమే



మహబూబ్‌నగర్‌లో కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి
- పాలమూరును హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేశాం
- కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 26 : రాజకీయంలో గెలుపు, ఓటములు సహజమని, ఓడినా ప్రజలకు మంచి చేయడంలో ముందుండాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లను ఆయన సన్మానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయామని గుర్తెరిగారన్నారు. మహబూబ్‌నగర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పుట్టిన గడ్డ కోసం పదేండ్లు కష్టపడి హైదరాబాద్‌తో పోటీపడి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కేసీఆర్ సహకారంతో పదేండ్ల పాలనలో పాలమూరు పట్నానికి ధీటుగా తయారైందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను నిలువునా మోసం చేస్తుందని మండిపడ్డారు. త్వరలోనే ప్రజలు తగ్గిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోరమోని నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న మాట్లాడారు.కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు గణేశ్, వనజ, అనంత్‌రెడ్డి, రాంలక్ష్మణ్, వేదావత్, పటేల్ ప్రవీణ్, నాయకులు ఆంజనేయులు, గిరిధర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, సతీష్, జావేద్, నవకాంత్, వినోద్‌కుమార్, సుధాకర్, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి..



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 26 : త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ పాలక మండలి పదవీ విరమణ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అమలుకు చేతగాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేస్తామని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. చాలా మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలు పెట్టి బీఆర్‌ఎస్ మున్సిపల్ చైర్మన్లను తొలిగించి కాంగ్రెస్ పార్టీ వారిని ఏర్పాటు చే యగా, భూత్పూర్, కొత్తకోట మున్సిపాలిటీ ల్లో మాత్రం సాధ్యం కాలేదన్నారు. అనంతరం మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రె డ్డి, కౌన్సిలర్లు బాలకోటి, రామకృష్ణ, కృష్ణవేణి, గడ్డం నాగమ్మ, వసంత, కో ఆప్షన్ సభ్యులు మల్లమ్మ, జాకీర్, అజీజ్, అమీన్‌ను సన్మానించి జ్ఞాపికలతో అభినందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌గౌడ్, చంద్రమౌళి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, నర్సింహాగౌడ్, సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, రామేశ్వర్‌రావు, సా యిలు, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, జనవరి 26 : అలవిగాని హామీలిచ్చి వాటిని నెరవేర్చలేక కాంగ్రెస్ సర్కారు ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ దుయ్యబట్టారు. కల్వకుర్తి మున్సిపాలిటీలో ఐదేండ్ల పదవీకాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యంతోపాటు వైస్ చైర్మన్, కౌన్సిలర్లను ఆదివారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపాల్‌యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో పట్టణాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకి, కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులు, ప్రజల రక్తం తాగుతుందని దుయ్యబట్టారు. ఏడాదిగా మంత్రులు, ఎమ్మెల్యేలు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, కాటన్‌మిల్లు కార్మిక సంఘ నాయకుడు సూర్యప్రకాశ్‌రావు, వైస్ ఎంపీపీ గోవర్ధన్, పీఏసీసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు మనోహర్‌రెడ్డి, బావండ్ల మంజుల మధు, ఖలీల్ యాదమ్మ శ్రీను, తాహేర్‌అలీ, సౌజన్య, చైతన్య కిశోర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి పరుగులు

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, జనవరి 26 : పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో మక్తల్ అభివృద్ధి పరుగులు పెట్టిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా ఆదివారం చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తన నివాసంలో కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. బీఆర్‌ఎస్ సర్కారులో మున్సిపాలిటీలు అభివృద్ధిలో పరుగులు పెట్టాయని చెప్పారు. అభివృద్ధికి పాటుపడిన కౌన్సిలర్లను అభినందించారు. కార్యక్రమంలో మక్తల్ పట్టణాధ్యక్షుడు చిన్నహన్మంతు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



తిర్మలాపూర్‌లో అర్హులను గుర్తించలేదని అధికారులతో వాగ్వాదానికి దిగిన మహిళలు

- మీకు పథకాలు రానీయం
- తిర్మలాపూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వ్యాఖ్యలు
- నిర్ఘాంతపోయిన ప్రజలు
- కాంగ్రెసోళ్లే లబ్ధిదారులా ? అంటూ మహిళల నిలదీత
- ఆగ్రహంతో పథకాలు ఇవ్వమన్న ఎమ్మెల్యే
- ఊట్కూరు మండలం కొల్లూరులో అధికారులపై గ్రామస్తుల అసహనం

# మమ్మల్నే ప్రశ్నిస్తారా ?

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), జనవరి 26 : సారూ మాకు గూడు లేదు.. రేషన్ లేదు.. మాలాంటోళ్లకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు కల్పించి ఆదుకోవాలని అడిగిన పాపానికి.. మమ్మల్నే ప్రశ్నిస్తారా? మీకు ప్రభుత్వ పథకాలు రానివ్వమంటూ ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులే బెదిరింపులకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ లీడర్లు.. పార్టీకి అనుకూలంగా ఉన్నోళ్లకే పథకాలు అందజేస్తారా.. ఇలాగైతే మేమంతా దరఖాస్తు చేసుకొని ఏం ప్రయోజనమంటూ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిపై మహిళలు నిలదీశారు. కౌకుంట్ల మండలం తిర్మలాపూర్‌లో ఆదివారం కాంగ్రెస్ సర్కారు నాలుగు పథకాల అమలులో మంజూరైన లబ్ధిదారులకు పత్రాలు అందజేయడానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడున్న మహిళలు ఎమ్మెల్యేలు లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరం తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన లక్ష్మి తనకు రేషన్‌కార్డు, ఇల్లు లేదని అడుగుతున్న క్రమంలో కాంగ్రెస్ నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఆ మహిళ నేరుగా ఎమ్మెల్యేను అడుగగా, నీకు ఏ పథకం ఇవ్వమని ఎమ్మెల్యే సమాధానమిచ్చినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజలకు భరోసా కల్పించాల్సిన ప్రజాప్రతినిధే పథకాలపై ప్రశ్నిస్తే బహిరంగంగా మీకు ఇచ్చేది లేదంటూ చెప్పడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. చాలా మందికి లబ్ధిదారులు అర్హులైనప్పటికీ పథకాలకు నోచుకోలేకపోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## సమస్యలను పట్టించుకోరా..?

ఊట్కూర్, జనవరి 26 : నాలుగు పథకాల అమలులో భాగంగా మండలంలోని కొల్లూరు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద అధికారులు ఎంపిక చేశారు. ఉన్నతాధికారుల ఆదేశంతో అర్ధరాత్రి ఆదరా బాదరగా లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులు ఆదివారం మధ్యాహ్నం స్థానిక రైతువేదికలో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించి ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో గ్రామస్తులు కలుగజేసుకొని గ్రామానికి మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి ఇబ్బందులు పడుతున్నామని, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో విద్యాభ్యాసం కొనసాగుతుందని, విద్యార్థులు నష్టపోతున్నట్లు తెలిపారు. సమస్యలు చెప్పినా పట్టించుకోరా అంటూ అధికారులను నిలదీశారు. స్పందించిన ఎంపీడీవో ధనుంజయగౌడ్ నిధుల కొరత కారణంగా సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.



ఊట్కూర్ మండలం కొల్లూరులో సమస్యలపై అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రిప్లబిక్ వేడుకలు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు పాఠశాలల్లో ఎగిరిన జాతీయ జెండా
- స్వాతంత్ర్య సమయోధులకు నివాళి
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు
- మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



వనపర్తి నిర్వహించిన ప్రభాత్‌భేరీలో భారత్‌మాత, దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు

# ఘనంగా గణతంత్రం

*ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థుల భారతమాత, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో కాంగ్రెస్ కార్యకర్తలు పటాకులు కాల్చగా గ్రామ పంచాయతీ వద్ద ఎగురవేసిన జాతీయ జెండాకు నిప్పంటుకుంది. స్థానికులు గుర్తించి వెంటనే జెండాను కిందకు దించి మంటలు ఆర్పివేశారు.*

*-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 26*



బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగురవేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కంసాన్‌పల్లిలో కాలిపోయిన జాతీయజెండా



గద్వాల : గణతంత్ర వేడుకల్లో పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు



నాగర్‌కర్నూల్ : గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



మహబూబ్‌నగర్ నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన బీఎం రాజశేఖర్, చిత్రంలో ఎడిషన్ ఇన్‌చార్జి నరేశ్‌కుమార్, బ్యూరో వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది

# కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక



దోమలపెంటలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

దోమలపెంట, జనవరి 26 : అమ్రాబాద్ మండలం దోమలపెంటలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నుంచి 30 మంది నాయకులు గులాబీ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే విధానం నచ్చక అహ్మద్, సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎన్నో అబద్ధపు హామీలిచ్చి వాటిని నెరవేర్చలేక ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని పార్టీలో చేరిన నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో గువ్వల బాలరాజు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, గులాబీ జెండాతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్‌ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు ఎడ్ల శేఖర్, మాజీ సర్పంచ్ శారద, మాజీ ఉపసర్పంచ్ కటకం మహేశ్, భూదాల ప్రసాద్ బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో అహ్మద్, సతీశ్‌రెడ్డి, పాష, ఫారూఖ్, బాబా, వంగూరి పవన్, సాధిక్ భాష, రఘు, అజయ్, చిన్న, అనిల్, దేవ, కేవీ మల్లి, రాంరెడ్డితోపాటు మరికొందరు యువకులు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యక్షుడు ఎడ్ల శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధపు హామీలను అమలు చేయడం చేతగాక చేతులెత్తేసిందన్నారు. ప్రజల్లో కూడా తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పర్వతాలు, విష్ణు, శ్రీను, దావిద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌మాల రోడ్డు పనులు అడ్డగింత

అయిజ రూరల్, జనవరి 26 : మండలంలోని బింగిదొడ్డి సమీపంలో చేపడుతున్న భారత్‌మాల రహదారి పనుల వద్ద ఆందోళన నిర్వహించారు. చెరువు నుంచి మట్టిని భారత్‌మాల రహదారికి తరలిస్తున్నారని, అంతేకాకుండా పాఠశాల నిర్మిస్తామని హామీ ఇచ్చి మధ్యలోనే నిర్మాణ పనులు నిలిపివేశారని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



భారత్‌మాల రోడ్డు పనులు అడ్డుకున్న ప్రజలు